# డైట్ విద్యార్థులను కేటాయించి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలి

### ఎస్సీటీ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం వల్ల ప్రాథమిక పాఠశాలలు కేవలం ఒక పూట మాత్రమే పని చేస్తున్నాయి. దాని ఫలితంగా ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్ లో మూతపడే అవకాశాలున్నాయి అని ఇప్పటి వరకు వివిధ సంఘాల ద్వారా వివిధ వేదికల మీద ప్రభుత్వానికి ఎస్జిటి ఫోరం రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్ విజ్ఞప్తి చేయడం జరిగింది.అయినప్పటికీ



ప్రభుత్వం ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లి తండ్రులు తీవ్ర మనోవేదనకు లోనవుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు రెండు పూటలు యధావిధిగా పనిచేయడం కోసం డైట్ విద్యార్థులను ఆయా పాఠశాలలకు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలి అని ఎస్జీటీ ఫోరం తెలంగాణ కార్యదర్శి సందీప్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా...ఆదివరహస్వామి కళ్యాణం..!





**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని స్వయంభూగా వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆది వరహాస్వామి క్షేత్రంలో శనివారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్తీక మాసంలో స్వామివారి శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామి వారితో శ్రీదేవి భూదేవి లతో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకకు అధిక సంఖ్యలో భక్తజనులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదులను అందజేశారు. అలాగే స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్డీఓ



**అగ్నిధారన్యూస్ కామన్పూర్ :** కమాన్ పూర్ మండలంలోని 44 నుండి 50 వరకు గల పోలింగ్ కేంద్రం లను మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి సురేష్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు జారీ చేసినారు. మరియు కమాన్ పూర్ గ్రామం లో నేటి నుండి ప్రారంభం అయిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేయుచున్న ఎన్యుమారెటర్ ల వద్దకు వెళ్లి సర్వే ను పరిశీలించి నారు అనంతరం కమాన్ పూర్ తహశీల్దార్ కార్యాలయానికి మొదటి సారిగా వచ్చినందున తహశీల్దార్ ముస్త్యాల వాసంతి, మరియు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యం లో శాలువ, పూల మొక్క అందించి ఆహ్వానించినారు ఇట్టి కార్యక్రమం లో తహశీల్దార్ ముస్త్యాల వాసంతి తో పాటు ఎంపిడిఓ లలిత, సీనియర్ సహాయకులు సతీష్ మండల గిర్దవార్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర సర్వే పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



### ఎంపీడీవో వెంకట్ రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే సమావేశం ఎంపీడీవో వెంకట్ రాములు అధ్యక్షన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమ రెటర్లు పక్కగా నిర్వహించాలని , అందులో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ రాజకీయ అంశాలను కచ్చితంగా సర్వేలో స్వీకరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ,ఎంఈఓ శంకర్ నాయక్,పంచాయతీ కార్యదర్శులు లింగమయ్య, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు న్యాయం చేస్తాం



### సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు.

**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్ :** ప్రతి రైతుకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. శనివార%శీ% ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. ఆధ్వర్యం లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను వివిధ గ్రామాల్లో ప్రారంభించారు ఆయా గ్రామాల వారీగా నాగారం రొంపికుంట గొల్లపల్లి గుండారం జులపల్లి సిద్దిపల్లి పెంచికల పేట గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి రైతు తమ ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తెచ్చిన వారికి బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వడ్లలో తాలు, చెత్తాచెదారం తేమశాతం చూసి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగల్ విండో డైరెక్టర్ వైనాల రాజు సింగల్ విండో వైస్ చైర్మన్ తిరుపతి డైరెక్టర్లు శ్రీ మూర్తి అడబాల చంద్రయ్య వరాల నరసింహం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు పిడుగు నరసయ్య మాజీ ఎంపీటీసీ శివ శంకరయ్య తో పాటు రైతులు భద్రపు శంకర్ పిడుగు శంకర్ పాల్గొన్నారు.

# గోమాతను పూజించడం మన అందరి విధి.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** గోమాతను పూజించడం మనందరి విధి అని సాన రామకృష్ణారెడ్డి సుద్దాల మూర్తి అన్నారు.విశ్వహిందూ పరిషత్తు కమాన్ పూర్ ప్రఖండ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో శనివారం గోపూజోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సాన రామకృష్ణారెడ్డి ప్రఖండ ప్రముఖ సుద్దాల కృష్ణమూర్తి గన్నవరం నరసయ్య హాజరై గోవు గురించి గో ఆదారిత వ్యవసాయం గురించి మాట్లాడుతూ అనంతరం మనోజ్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమాతను పూజించడం ప్రతి హిందూ ధర్మమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శంకర్, సుద్దాల ఉషా రేఖ, సంధ్య ,పద్మ, అనసూయ, లక్ష్మి ,శశికళ, భాగ్యలక్ష్మి, చంద్రకళ ,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



### మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపల్ పరిధి ఎన్ జి ఓ స్ కాలని లోని అబ్రహం అనారోగ్యం తో భాద పడుతు మరణించడం జరిగింది. వారి పార్థిహ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి,మృతులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో,మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, పి, ఎ, సి, స్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కౌన్సిలర్ తహెర్ అలీ, నాయకులు ఆంజనేయులు, కిషోర్ , వెంకటయ్య, గాంధీ, మహమూద్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరాపాక లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది .విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు స్థానిక కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ గౌడ్, 1000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ,లక్ష్మీనారాయణ, స్వామి దేవస్థానం కమిటీ వైస్ చైర్మన్ అంజన్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు సత్యం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు, సోప్పరి శ్రీను, సోప్పరి మహేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మృతు రాలి కుటుంబానికి అండగా ఉంటాం

### చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో బైరపాక లక్ష్మమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది,స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,తలకొండ పల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈకార్యక్రమ లో,రవికు మార్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, ఆంజనేయు లు,జంగయ్య ,బిముదు,శ్రీనువెంకటేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# మెజారిటీ తో గెలిపించాలి



### మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** మహరాష్ట్ర లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలో భాగంగా వాషీం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థి డాక్టర్ సిద్ధార్థ నీ భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలనీ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. వాషి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధార్థ గెలుపు కోసం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వారికి గెలుపు కోసం దిష నిర్దేశం ఇస్తూ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, శ్రీను నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద ఆదివారం కుల మతాలకు అతీతంగా నిర్వహించే సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బుద్ధుల తిరుపతి యాదవ్, మేకల సంపత్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, శెవ్వ శంకరయ్య యాదవ్, బూస తిరుపతి యాదవ్, మాదాసు మహేష్, జంగిలి కుమార్ యాదవ్, సందెవేళ నాగరాజు యాదవ్ , సాంబరాజు యాదవ్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రథమంగా నిర్వహిస్తున్న సదర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మండలంలోని నలుమూల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

